క్లుప్తంగా

స్పీకర్‌ను కలిసిన ఖండాపు



స్పీకర్ తమ్మినేనికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోవిందరావు

బూర్జ: శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఆమదాలవలస క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్పీకర్ తనయుడు, వైఎస్సార్ సీపీ యువ నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ వి.గోవిందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి సిమ్మన్న, మామిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం



విరాళం అందజేస్తున్న కామేశ్వరరావు

పాతపట్నం: పాతపట్నంలోని నీలమణిదుర్గ అమ్మవారి గ్రామ పండగలకు పాతపట్నానికి చెందిన శాసనపూరి కామేశ్వరరావు రూ.50 వేల విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు గురువారం అందించారు. ఉత్సవ హెడ్ కమిటీ సభ్యులు లింగాల మధుబాబు, లింగాల రవి, కాళ్ల రాజు, నూలు బుజ్జి, ఎస్.ప్రదీప్, పి.అప్పారావు, శిర్ల ప్రభాకరరావు, మల్లికార్జునరావు, కె.యరకయ్య, బాబూరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ



ఎంపీకి అమ్మవారి జ్ఞాపికను అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

పాతపట్నం: పాతపట్నం ఆరాధ్యదైవం నీలమణిదుర్గ అమ్మవారిని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి గురువారం దర్శించుకున్నారు. కాపువీధిలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ హెడ్ కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయంలోకి ఆహ్వానించి జ్ఞాపికను అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు లింగాల మధుబాబు, లింగాల రవి, కాళ్ల రాజు, పైల బాబ్జి, పైల లక్ష్మయ్య, పి.నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల రిలే దీక్షలు ప్రారంభం



నినాదాలు చేస్తున్న ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు నరసన్నపేట సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు గురువారం రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్రెళ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల రిలే దీక్షలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. సంఘం ప్రతినిధులు ఆర్.తిరుపతిరావు, ఎస్.ప్రకాశరావు, పి.తాతబాబు, నాలుగు మండలాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తిచేయాలి

ఎల్.ఎన్.పేట: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచేనాటిని నాడు-నేడు పనులు పూర్తిచేయాలని ఎంఈఓ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. తన కార్యాలయంలో సీఆర్పీలతో జరిగిన సమావేశంలో గురువారం మాట్లాడారు. నాడు-నేడు పనులు ప్రగతిపై సమీక్షించారు. పనులు పూర్తిచేయటంలో నిర్లక్ష్యంగా ఉన్న పాఠశాలల హెచ్‌ఎంపై చర్యలు తప్పవన్నారు. జేవీకే కిట్లు వచ్చే నెల మొదటి వారంలో పాఠశాలలకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొంచాడలో అంధకారం

పొందూరు: మండలంలోని కొంచాడ గ్రామంలో రెండు రోజులుగా కరెంట్ లేకపోవడంతో అంధకారం అలముకుంది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కరెంట్ పోయింది. దీంతో లైన్‌మన్‌కు, ఏఈకి సమాచారం అందించినప్పటికీ కరెంట్ పునరుద్ధరించలేదన్నారు. దీంతో రెండు రోజులుగా చీకటిలో గడపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా విద్యుత్‌ను పునరుద్ధరించాలని ఏఈ దుర్గాప్రసాద్‌ను కోరగా ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని, కొత్తది ఏర్పాటు చేసి కరెంట్ సప్లయ్ చేస్తామని తెలిపారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



మెళియాపుట్టి: వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి

మెళియాపుట్టి: వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి అన్నారు. మండలదలోని జోడూరు గ్రామ సచివాలయం ఆవరణలో వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలు గురువారం అందించి ఘనంగా సత్కరించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడానికి గ్రామ వలంటీర్ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటుచేశారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా కృషిచేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభ్యువృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, పల్లి యోగి, శశిభూషణ్ రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజి, ఏఓ ధానకర్ణుడు, ఏఈ శ్రీనివాసరావు, సచివాలయ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం..

నరసన్నపేట: మండలంలోని మాకివలస, మడపాం, గోపాలపెంట సచివాలయాల్లో ఉన్న వలంటీర్లను గురువారం ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు ఘనంగా సత్కరించారు. మాకివలసలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ వలంటీర్ల సేవలను అభినందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధుల్లా ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, సచివాలయ మండల కన్వీనర్ సురంగి నర్సింగరావు, మాకివలస సర్పంచ్ మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొబ్బాది ఈశ్వరరావు, ఎన్. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం..

సారవకోట: మండలంలోని గొర్రిబంద, కిడిమి, కేశవలస సచివాలయాల్లో గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విశ్వేశ్వరరావుతోపాటు ఆయా సచివాలయాల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరై వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలతో సన్మానించారు. కిడిమి సర్పంచ్ రొక్కం దాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రొక్కం శ్రీనివాసరావు, రాజాపు పాపారావు, మెండ వైకుంఠరావు పాల్గొన్నారు.



నరసన్నపేట: మాకివలస సచివాలయం వద్ద సత్కారం పొందిన వలంటీర్లు తో ప్రజాప్రతినిధులు



సారవకోట: వలంటీర్‌ను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం



వావిలపల్లిపేటలో రోడ్డును ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రహదారులను గురువారం ప్రారంభించారు. భగవానుదాసుపేటలో పంచాయతీరాజ్ నిధులు రూ.32లక్షలతో, నర్సాపురంలో రూ.55 లక్షలతో, ఎరుకులపేటలో రూ.37 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, సర్పంచ్ రేగిడి లక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు వందాన వెంకటరావు, సూరపునాయుడు, మొకర శంకర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయండి



ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను సత్కరిస్తున్న దంత సింహాచలం

నరసన్నపేట: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసి రైతులకు అండగా ఉంటూ, బాధ్యతగా పనిచేయాలని స్థానిక మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. మార్కెట్ కమిటీకి వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన దంత సింహాచలం గురువారం మబగాంలో ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వీలున్నంత త్వరగా పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు గుర్తించి మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయాలని, సిబ్బందితో బాధ్యతగా పనిచేయించాలని సూచించారు. నరసన్నపేట సొసైటీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, సర్పంచ్‌లు యాబాజి రమేష్, పుట్ట ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సురవరం పాపినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు మొయ్యి లక్ష్మునాయుడు, బి.రాజశేఖర్, పాగోటి భరద్వాజ్, కొంక్యాన నర్సింహమూర్తి, కణితి సత్తిబాబు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

- అధ్యక్షుడిగా దుంపల భాస్కరరావు



నరసన్నపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ కమిషనర్ జీఓ నంబర్ 349 ప్రకారం ఆదేశాలు జారీ చేశారు. గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ వ్యవహరిస్తారు. చైర్మన్‌గా పోలాకి మండలం సుసరాం గ్రామానికి చెందిన దుంపల భాస్కరరావు, వైస్ చైర్మన్‌గా నరసన్నపేట మండలం చిక్కాలవలసకు చెందిన దంత సింహాచలంను నియమించారు. సభ్యులుగా వేలాల వెంకటరమణ, అర్ల చంద్రావతి, పాసిన సరోజిని, రావాడ అప్పన్న రాజు, గేదెల వరలక్ష్మి, గొర్లె కుమారి, తోట ముద్దమ్మ, మేడి రూపవతి, సతివాడ ఉమాదేవి, రాజాన సూరమ్మ, పంచిరెడ్డి సత్యనారాయణ, వారణాశి సత్యనారాయణ, కోరాడ చిన్న నర్సింహమూర్తిలను నియమించింది. అలాగే కమిటీలో సభ్యులుగా నరసన్నపేట సర్పంచ్, మార్కెటింగ్ శాఖ ఏడీ, పోలాకి పీఏసీఎస్ అధ్యక్షుడు, జిల్లా మార్కెటింగ్ శాఖ డీఎం ఉంటారు.

దుంపలకు ఏఎంసీ నియామకంపై హర్షం

పోలాకి: మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుంపల భాస్కరరావుకు నరసన్నపేట ఏఎంసీ చైర్మన్‌గా నియమించడంపై వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావుతో పాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సుసరాం గ్రామానికి చెందిన దుంపల భాస్కరరావు మొదటి నుంచి ధర్మాన సోదరులకు ముఖ్య అనుచరునిగా కొనసాగారు. దుంపలకు పదవి రావటం పట్ల పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల యువజన అధ్యక్షుడు రెంటికోట త్రినాథరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఈశ్వరరావుకు డాక్టరేట్ ప్రదానం



ఆమదాలవలస: ఆమదాలవలస మున్సిపాలిటీలోని మెట్టక్కివలసకు చెందిన కొప్పల ఈశ్వరరావుకు గీతం యూనివర్సిటీ బుధవారం డాక్టరేట్ ప్రదానం చేసింది. కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'డెవలప్‌మెంట్ ఆఫ్ ఇంటిలిజెంట్ మెషిన్ లెర్నింగ్ అప్రోచెస్ ఫర్ సాఫ్ట్‌వేర్ ప్రోడక్ట్ డవలప్‌మెంట్' అంశంపై ప్రొఫెసర్ ఎ.అప్పారావు గైడెన్స్‌లో అందించిన సృజనాత్మక పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈశ్వరరావు టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఈశ్వరరావుకు వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్, స్థానికులు చింతాడ రాజశేఖర్, చిగురుపల్లి రవికుమార్, తమ్మినేని రవికుమార్, సత్తారు అజయ్‌కుమార్, బొడ్డేపల్లి మన్మథరావు తదితరులు అభినందనలు తెలిపారు.

డ్రోన్ల ద్వారా పంటలకు పిచికారీ మేలు



డ్రోన్‌ను ప్రదర్శిస్తున్న దృశ్యం

నరసన్నపేట: వ్యవసాయ రంగంలో వస్తున్న యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా రైతులు సత్ఫలితాలు పొందవచ్చని వ్యవసాయాధికారి కె.సునీత తెలిపారు. డ్రోన్ల ద్వారా పంటల్లో తెగుళ్ల నివారణకు మందులను పిచికారీ చేయవచ్చన్నారు. గురువారం మండలంలోని సత్యవరంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంటల్లో క్రిమిసంహారిక మందులను ఎలా పిచికారీ చేయవచ్చనేది ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా పంటల్లో పిచికారీ చేస్తే నీటిని పొదుపు చేయవచ్చన్నారు. అలాగే ఎకరా పొలంలో కేవలం 8 నిమిషాల్లో పిచికారీ చేయవచ్చన్నారు. ఎకరాకు 10 లీటర్ల నీరు సరిపోతుందన్నారు. రైతులు ఆధునీకరణ పరికరాలను వినియోగించుకోవచ్చన్నారు. ప్రభుత్వమే రైతులకు డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. సత్యవరంలో బడ్డ గోవిందరావు, వెంకటరమణ పొలాల్లో నమూనా ప్రదర్శన చేపట్టారు. ఎంపీపీ ఆరంగి మురళి, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే మిల్లులు సీజ్



రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న జేసీ, అధికారులు

పొందూరు: లెవీ లైసెన్స్ ఉన్న మిల్లులు రెండు నెలల్లో ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ బియ్యం బకాయిలు చెల్లించకపోతే మిల్లులను సీజ్ చేస్తామని శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని కొంచాడ, పొందూరు, కోటిపల్లి గ్రామాల్లోని బియ్యం మిల్లులను గురువారం తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు అందించడంలో నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసాయి శివమణికంఠ మోడరన్ రైసు మిల్లు వారు ఖరీఫ్ 2022-23 సీజన్‌కు సంబంధించి రూ.1.90 కోట్లు బ్యాంకు గ్రాంటీ ఇచ్చి 2757.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకున్నారని తెలిపారు. సదరు మిల్లు ధాన్యాన్ని మరపట్టించి 1856.752 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వవలసి ఉండగా, ఇప్పటివరకు 1300.771 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే ప్రభుత్వానికి అందించిందన్నారు. మిగిలిన బియ్యం ఇవ్వడానికి గడువు దగ్గర పడుతున్నప్పటికీ ఎఫ్‌సీఐకి అందజేయాల్సిన 550 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం డెలివరీ చేయలేదన్నారు. సివిల్ సప్లయ్‌కి డెలివరీ చేసేందుకు సిద్ధంగా ఉన్న బియ్యాన్ని స్వాధీన చేసుకుని, బియ్యాన్ని ఎఫ్‌సీఐకి డెలివరీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఎస్‌ఓ వెంకటరమణ, తహసీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



మెళియాపుట్టి: సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: మండలంలోని జోడూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గడపగడపకు వెళ్లి నవరత్నాలను ఎమ్మెల్యే వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించారు. పలువురు మహిళలు మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, పింఛన్ కానుక, ఇంటి స్థలం, అమ్మ ఒడి పథకాలు అందాయని ఆనందంగా చెప్పారు. మళ్లీ, మళ్లీ జగనన్నే మాకుకావాలని, రెడ్డి శాంతి ఎమ్మెల్యేగా మాకు తోడుండాలని వృద్ధులు కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, సర్పంచ్ సరోజిని, మండల నాయకులు పల్లి యోగి,కె. శశిభూషణరావు, పి.జయమునిరావు, బమ్మిడి పున్నయ్య, కన్నబాబు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

సారవకోట: రాష్ట్రంలో పారదర్శక పాలనను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని కిన్నెరవాడ సచివాలయ పరిధిలోని తొగిరి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మట్టా జగన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రామానికి చెందిన మట్ట సాయమ్మ ట్రై సైకిల్ మంజూరు చేయాలని కోరింది. దీనిపై సచివాలయ సిబ్బందిని వివరణ కోరగా.. జాబితాలో ఆమె పేరు వచ్చిందని త్వరలో సైకిళ్లు వస్తాయని తెలిపారు. విద్యుత్ దీపం వేలాడుతుందని సంబంధిత జేఎల్‌ఎం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు కృష్ణచైతన్య దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన విద్యుత్ దీపాన్ని సరి చేసేలా చూడాలని ఎంపీడీఓ విశ్వేశ్వరరావును సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ ఎడ్ల అసిరయ్య, సర్పంచ్ చల్లా తాతయ్య, బాడాన కృష్ణారావు, పల్లి శ్రీహరి, శంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గెల్లంకి వెంకటరావు, పార్టీ నాయకులు నక్క తులసీదాస్, పంచిరెడ్డి సూర్యనారాయణ, రావాడ శ్రీనివాసరావు మామిడి కాంతారావు, నిక్కు కృష్ణారావు, కింజరాపు ధర్మారావు, రొక్కం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సారవకోట: బుక్‌లెట్‌లు అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

సంక్షిప్తంగా

జగనన్నకు చెబుదాంపై అవగాహన

పాతపట్నం: మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సరైన పరిష్కారం వచ్చేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణాకరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. 1920కి ఫోన్ చేసి సమస్యలు చెబితే తక్షణమే ఆయా శాఖల అధికారులు స్పందించాలన్నారు. తహసీల్దార్ రవిచంద్ర, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్, వైద్యుడు శ్రీధర్, హౌసింగ్ ఏఈ భాస్కరరావు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'పై సమీక్ష

పోలాకి: జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై మండల స్థాయి సమీక్ష కార్యక్రమం శుక్రవారం ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గురువారం ఈశ్వరరావు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్‌లో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

ఆర్‌బీకేల్లో పచ్చిరొట్ట విత్తనాలు

ఎల్.ఎన్.పేట: భూసారం పెంచేందుకు దోహదపడే పచ్చిరొట్ట విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని ఏఓ పైడి లతశ్రీ అన్నారు. మండలంలోని 12 రైతు భరోసా కేంద్రాల్లోనూ రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకువెళ్లి విత్తనాలు పొందాలన్నారు. పొలాన్ని మెత్తగా దుక్కి చేసి పచ్చిరొట్ట సాగుచేయాలని సూచించారు. 30 నుంచి 40 రోజుల వరకు మొక్క పెరిగిన తరువాత దుక్కి చేసి వరి విత్తనాలు వేసుకోవచ్చన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

ఆమదాలవలస రూరల్: రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏఓ మెట్ట మోహన్‌రావు గురువారం తెలిపారు. మండలంలో 19 రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ విత్తనాలను గ్రామాల్లోని రైతులకు సబ్సిడీపై సరఫరా చేయడం జరుగుతుందన్నారు. విత్తనాలు కావల్సిన రైతులు సమీప రైతు భరోసా కేంద్రాల్లో తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన స్వర్ణ, సాంబ, 1061, 1064, 1121, 1010, 1318, 1224 వంటి రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఆర్‌బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలి

సారవకోట: ఖరీఫ్‌లో వరి విత్తనాల కోసం రైతులు రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి కె.సి.హెచ్.వెంకటరావు అన్నారు. ఈ ఏడాది 11 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం రాయితీపై రైతులకు అందిస్తుందన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత ఆర్‌బీకేల్లో డబ్బులు ముందుగా చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

రాయితీపై వరి విత్తనాలు

బూర్జ: మండలంలోని రైతులు వరి విత్తనాలు కోసం ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి వి.రాజేశ్వరరావు అన్నారు. ఖరీఫ్ 2023 సీజన్‌కు సంబంధించి వరి విత్తనాలు రాయితీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి విత్తనాలు అందజేయనున్నట్లు గురువారం తెలిపారు. ఆర్బీకేల్లో డబ్బులు ఆన్‌లైన్‌లో ఏపీ సీడ్స్‌కు చెల్లించాలన్నారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. వరి విత్తనాలు ధరలు కూడా ఆర్బీకేల్లో పొందిపర్చనున్నట్లు తెలియజేశారు.

సమగ్ర భూ సర్వేతో మేలు

బూర్జ: సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని బూర్జ వైస్‌ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. మండలంలోని ఓ.వి.పేట గ్రామ పరిధిలో డ్రోన్‌తో భూ సర్వేను గురువారం ప్రారంభించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కారానికి డ్రోన్ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషిమేరకు చుక్కల భూములకు కూడా కోర్టుల చుట్టూ తిరగకుండా విముక్తి కల్పించారన్నారు. సర్వే టీమ్, వీఆర్వో లక్ష్మీనారాయణ, సర్వేయర్ నాయుడు, నాయకులు ఎ.రమణమూర్తి, ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐరిస్ పరికరాల పంపిణీ



ఐరిష్ పరికరాలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్ గణపతిరావు

ఆమదాలవలస రూరల్: రేషన్ సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తహసీల్దార్ గణపతిరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎండీయూ ఆపరేటర్లకు ఐరిస్ పరికరాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్న సమయంలో కొందరికి వేలిముద్రలు (బయోమెట్రిక్) పడకపోవడంతో రేషన్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం వారికోసం ఐరిష్ పరికరాలను సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ సరుకులు సరఫరా చేసేందుకు ఈ పరికరాలను ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో ఇంటింటికీ రేషన్ సరుకులు సమయానికి పంపిణీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు.